# MEDHA 2K25 – National Level Technical Symposium

## 8th November, 2025

సాక్షి

## ఉల్లాసంగా మేధా- 2కే25



**మేడ్చల్‌రూరల్:** మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మేధా2కే25, తరంగ్ 2కే25 పేర్లతో జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి టెక్నికల్ సింపోజియం, కల్చరల్ ఫెస్ట్‌లను సోమవారం నిర్వహించారు. విద్యార్థినులు టెక్నికల్ ఈవెంట్‌లకు హాజరు కావడం వల్ల వారి అభివృద్ధికి దోహదం చేస్తుందని అతిథులు అన్నారు. వివిధ సమస్యలు, సృజనాత్మకత, వినూత్నమైన ఉత్పత్తుల ఆధారిత పరిష్కారాలు దొరుకుతాయన్నారు. ఎస్‌బీయూహెచ్ ప్రోగ్రాం డైరెక్టర్ గౌరీప్రసాద్ మార్కండేయ పట్నాయక్, డీవీ రమణ, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

11/11/2025 | Medchal | Page : 9

Source : https://epaper.sakshi.com/

# MEDHA 2K25 – National Level Technical Symposium

## 8th November, 2025

నమస్తే తెలంగాణ

# సాంకేతిక సదస్సులతో నైపుణ్యాలు మెరుగు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యాష్ టెక్నాలజీస్ పీడీ గౌరీ ప్రసాద్, ప్రిన్సిపాల్ మాధవీలత

మేడ్చల్, నవంబర్ 11 : సాంకేతిక సదస్సులు.. నూతన ఆలోచనలు, నైపుణ్యాల పెంపునకు దోహదం చేస్తాయని యాష్ టెక్నాలజీస్ పీడీ గౌరీ ప్రసాద్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మేధా-2కే25 పేరుతో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం, తరంగ్ 2కే 25 పేరుతో సాంస్కృతిక పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంజినీరింగ్‌లో ఉండగానే సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఇందుకోసం నిరంతరం సాధనతో పాటు సాంకేతిక సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు విజయం ప్రేరణగా విద్యార్థులు జట్టుగా సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ.. టెక్నికల్ ఈవెంట్స్ విద్యార్థులు పాల్గొనడం ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చని, వివిధ సమస్యలకు సృజనాత్మక ఆలోచలనతో వినూత్న రీతిలో పరిష్కారాలు కనుగొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా సీఎస్ఐ కార్యదర్శి డాక్టర్ డీవీ రమణ, వివిధ కళాశాలల విద్యార్థినులు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

11/11/2025 | Medchal | Page : 3
Source : https://epaper.ntnews.com/